నరేంద్ర మోడీకి లేఖ రాసిన సీఎం రేవంత్...




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 78 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 18 మార్చి 2025



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు
# ఆమోదం
### - వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టీటీడి అనుమతి

**తిరుమల,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వివరాలు 2లో



## రూ.6 వేల కోట్లతో
# 'రాజీవ్ యువ వికాసం'
### ☛శాసనసభ ప్రాంగణంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో రూ.6 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి వివరాలు 2లో




## బీసీ బిల్లు దేశానికే
# రోల్ మోడల్

## తెలుగు వర్సిటీకి
# సురవరం ప్రతాపరెడ్డి పేరు
- ☛బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- ☛చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- ☛కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుకు బదులు.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డిపేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ వివరాలు 2లో

## ఉగ్రవాదంపై
# ఉమ్మడి పోరు
### ☛భారత్-న్యూజిలాండ్ నిర్ణయం



**న్యూఢిల్లీ,17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగు పరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజి లాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా వివరాలు 2లో

## తెలంగాణలో పిచ్చిడి చేతిలో
# రాయిలా పాలన
- ☛మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..
- ☛మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- ☛రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- ☛రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ప్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సృష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు వివరాలు 2లో




## డీ లిమిటేషన్‌పై
# ఉమ్మడి పోరు
- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం



## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం
# లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం వివరాలు 2లో

## నాలుగు రోజుల్లో పెరగనున్న
# ఎండల తీవ్రత



**హైదరాబాద్,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే వివరాలు 2లో

# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో పాల్గొన్నారు. న్యూజి లాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజి లాండ్‌లోని ఎన్‌ఆర్‌ఐలు నిలుస్తున్నారని ప్రశం సించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకరాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# నరేంద్ర మోడీకి లేఖ రాసిన సీఎం రేవంత్...



**హైదరాబాద్,మార్చి 17(పి సి డబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి శాసనసభ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ కోరారు. తెలంగాణ శాసనసభలో ప్రాతినిథ్యం వహిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ నాయకుల బృందంతో కలిసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ మద్దతు కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రధానమంత్రి కలుద్దామని ఈ రెండు బిల్లులపై శాసనసభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనపై అన్ని ప్రతిపక్షాలు అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు బిల్లులపై కేంద్ర ప్రభుత్వం మద్దతు కోరేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి లేఖలో పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండిగాంధీభవన్‌లాకాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# నాలుగు రోజుల్లో పెరగనున్న ఎండల తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

అవకాశముందని తెలిపింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికలపేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# రూ.6 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం'

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలన్నారు. పారదర్శకంగా ఉండాలి, అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అమలు చేస్తాం. అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించ వచ్చున్నారు. ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఇవ్వగలిగిన చోట ఉద్యోగాలు ఇస్తున్నాం. అవకాశాలున్న చోట ఉపాధి కల్పిస్తున్నాం. నైపుణ్యాన్ని నేర్పించాల్సిన చోట వృత్తి నైపుణ్య శిక్షణనిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేశాం. 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేశాం అన్నారు. రాష్ట్రంలో సమస్యలను ఒకటొకటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం. గతంలో నచ్చితే నజరానా నచ్చకపోతే జురిమానా విధానం ఉండేది. కానీ ప్రజా ప్రభుత్వం అలాంటి విధానానికి స్వస్తి పలికి స్పష్టమైన, విధానపరమైన నిర్ణయాలతో పరిపాలనను ప్రక్షాళన చేస్తూ ఒక పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలు కలుషితమయ్యాయో నాయకుల ఆలోచనలు కలుషితమయ్యాయో తెలియడం లేదన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరూ తక్కువగా చూడటంలేదని.. వారి ప్రాణత్యాగాన్ని గుర్తించి అందరూ స్మరించుకోవాలన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని క్లారిటీ ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

**● అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం**



**హైదరాబాద్,17(పిసిడబ్ల్యూ న్యూస్):**బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.

# డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

**● సీసీ కెమెరాల పుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్**

**హైదరాబాద్,మార్చి 17(పి సి డబ్ల్యూ న్యూస్):** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరిగినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

**● కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం ● అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి ● సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం**

**హైదరాబాద్,మార్చి 17(పి సి డబ్ల్యూ న్యూస్):** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్బరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్‌కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాల్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ-ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.

# ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉంది: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





**హనుమకొండ, మార్చి 17(పి సి డబ్ల్యూ న్యూస్):** ఫోటోగ్రఫీలో తెలంగాణ, త్రిపుర రాష్ట్రాలకు గొప్ప చరిత్ర ఉందని, ఆ రోజుల్లో దేశంలో ప్రప్రథమంగా ప్రైవేట్ గా ఫోటో కెమెరాలు కొనుగోలు చేసిన ఘనత హైదరాబాద్, త్రిపుర సంస్థానాలకే దక్కిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘమైన తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వెయ్యి మాటల కన్నా ఒక్క ఫోటో ఎంతో గొప్పదన్నారు. పత్రికల్లో ఎన్నో వార్తలు ప్రచురితమైనా పాఠకుల దృష్టిని ఆకర్షించేది ఫోటోలు మాత్రమేనని జిష్ణు దేవ్ వర్మ స్పష్టం చేశారు. చరిత్రలో రికార్డుగా ఉండి పోయేది ఫోటోలే అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో పత్రికలకు ఆదరణ తగ్గి పోతుందని చర్చ జరుగుతుందని, కానీ ఇది తాత్కాలికం మాత్రమేనని, భవిష్యత్తు పత్రికలకే ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు చర్చపై మాట్లాడిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, మార్చి 17(పీసీడబ్ల్యు న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన పొట్టి శ్రీరాములు చర్చ మీద మా అందరికీ ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు చాలా గౌరవం ఉందని ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు లేదన్నారు. కేంద్రంలో బిజెపి ఏర్పడ్డ కొత్త లోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించారు. ఇండియన్ పీనల్ కోర్టు ను భారతీయ న్యాయ సంస్థ అని ముందుకు తీసుకొచ్చిన దుర్భర ఘనత బిజెపి పార్టీది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని అగౌరవ పరిచే విధంగా ఏనాడు ప్రవర్తించలేదన్నారు. మన కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ టీం అని, బిజెపి పార్టీ ఇండియా టీం అని మాట్లాడుతున్నారని, బిజెపి బిఆర్ఎస్ పార్టీల తీరును ప్రజలందరూ గమనిస్తున్నా రన్నారు. ముస్లింలు అంటే గౌరవం లేకుండా బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రజలకు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాల అందిస్తూ ముందుకు వెళుతుందన్నారు. పార్లమెంట్ లో మొన్న అంబేద్కర్ ని, అవమానిస్తూ నేడు అసెంబ్లీలో దళిత స్పీకర్ ను అవమానిస్తే దానిపైన ఎవరు స్పందించలేదని అన్నారు. పొట్టి శ్రీరాములు అంటే బిజెపి, టిఆర్ఎస్ పార్టీల కంటే మా కాంగ్రెస్ ప్రభుత్వానికే చాలా ఎక్కువ ప్రేమ ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను మతాలను బేధాభిప్రాయాలు లేకుండా ఒక మంచి ధోరణితో ముందుకు సాగుతుంటే బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక మా కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద పై బురద జలుతున్నారన్నారు.

# ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ: హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్



**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ నిర్వహించారు. సోమవారం హనుమకొండ లోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ సిరంగి వితలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి నేహాల్, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్ , సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# గూడెం వారి వివాహ విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఐజి సత్యనారాయణ, రోహిన్ రెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- మాజీ కార్పొరేటర్ , తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు దాస్యం విజయభాస్కర్



**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని మాజీ కార్పొరేటర్ , తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షులుదాస్యం విజయభాస్కర్ అన్నారు. సోమవారం ఏకాశిల పార్క్ వద్ద ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరింది. దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలకు మాజీ కార్పొరేటర్ , తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షులుదాస్యం విజయభాస్కర్ సంఘీభావం తెలిపి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దాస్యం విజయభాస్కర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేవలం మాదిగలనే కాకుండా అన్ని వర్గాలను మోసం చేస్తున్నాడని మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎస్సీల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ఇది న్యాయమైన డిమాండ్ అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, ఎస్సీల వర్గీకరణ కోసం కేసీఆర్ అనేక సార్లు ప్రధానమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా చేవెళ్లలో డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పటివరకు కమిషన్ల పేరుతో మాదిగలను మోసం చేస్తూ మాదిగలను నమ్మించి గొంతుకోస్తుందని విమర్శించారు. వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు కాకముందుకే ఉద్యోగ నియామకాలు చేస్తూ మాదిగలకు రావలసిన ఉద్యోగాలను రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయాన్ని ప్రతి మాదిగ బిడ్డ గమనించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో ఎస్సీ ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు ఎలాంటి పోరాటం చేసిన బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని అవసరమైతే ప్రత్యక్షంగా మాదిగల కోసం పోరాటం చేస్తామని తెలిపారు. ఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, మాదిగ యువసేన జాతీయ నాయకులు పుట్ట బిక్షపతి మాదిగ, చాతల్ల శివ మాదిగ,ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మంద వర్ధన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అడ్డూరి అనిల్ మాదిగ, బొంకురి సాంబయ్య మాదిగ, అడ్డూరి రమేష్ మాదిగ, బొంకూరి ఐలయ్య మాదిగ, చిలుముల రవి మాదిగ, సుంచు అశోక్ మాదిగ, అడ్డూరి బాబు మాదిగ, బొంకురి రాధ మాదిగ, బొంకూరి రజిత మాదిగ, చిలుముల లావణ్య మాదిగ, చిలుముల సుశీల మాదిగ పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా 'కాకిరాల నర్సింహారావు" నియామకం

- టి-పిసిసి రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, న్యాయవాదులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు





**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం సోమవారం హనుమకొండ జిల్లా కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా కాకిరాల నర్సింహారావు ను నియమిస్తూ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి న్యాయ శాఖ వ్యవహారాలు , న్యాయాపాలన తెలంగాణ ప్రభుత్వం గారు ఉత్తర్వులు జారీ చేశారు . నర్సింహా రావు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కుందూరు సోమారం గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కాకిరాల రామారావు అనసూయమ్మ దంపతులకు ప్రథమ సంతానం గా 1967 లో జన్మించారు నరసింహ రావు. చినప్పటి నుండే న్యాయవాది వృత్తి లోకి రావాలనే పట్టుదలతో 1992 లో ఆంధ్రా యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ తో లా పట్టాను పొందారు, ఎల్ ఎల్ ఎం కాకతీయ యూనివర్సిటీ లో పాస్ అయ్యి గత 33 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. సివిల్ కేసుల వాదనలో నర్సింహారావు ను మించిన వారు లేరు. ఆయన వాదనలు వినేందుకు జూనియర్ న్యాయవా దులు తహ తహలాడుతారు. గతంలో నిట్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్టాండింగ్ కౌన్సిల్ గా పని చేసిన అనుభవం ఉండటం తో ఆయనను తెలంగాణ ప్రభుత్వ హనుమకొండ జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా నియమించారు. ఆయన నియామకం పట్ల టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, నల్లా మహాత్మ ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది హన్మకొండ కోర్టు , వరంగల్ కోర్టు ప్రభుత్వ తాత్కాలిక న్యాయవాది పోతరాజు రవి, పూర్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుర్రాల వినోద్ కుమార్, తదితరులు పాల్గొని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# కాలేజీకి వెళ్లడం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్య...

- పరీక్షల భయంతోనా, లేక వేరే కారణాలా తెలియాల్సి ఉంది



**బయ్యారం క్రైమ్, మార్చ్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల కేంద్రం కాకతీయ నగర్ కాలనీలో సోమవారం అజ్మీరా సాయి మహేష్ 19 ఏళ్ల యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మరణించాడు.ఇతను సిద్దిపేట జిల్లాలోని కళాశాలలో ఫిజియో థెరఫీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఇటీవల హోలీ పండుగ సందర్భంగా సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి కళాశాల కు వెళ్లడం ఇష్టం లేక సోమవారం ఉదయం సుమారు పదిన్నర గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి స్లాబ్ ఇనుప హుక్కు కు చున్నితో ఉరేసుకొని మరణించడని మృతుని తండ్రి అజ్మీర అనంతరాములు ఫిర్యాదు మేరకు బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ మధ్య కాలంలో పిల్లలు చదువుల పట్ల తీవ్ర ఒత్తిడికి లోనై తనువు చాలిస్తున్న ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. చదువుల పట్ల విద్యార్థులను తల్లిదండ్రులు ఒత్తిడి తెవొద్దని ఎస్.ఐ కోరారు.

# క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్



**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్ధన్‌కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగా నియామకమయ్యారు.

# ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, మార్చి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎర్రగట్టు గుట్ట శ్రీ శ్రీ శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా.. సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్





**హనుమకొండ, మార్చి 17(పీసీడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మండల మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మావయ్య గోనె నారాయణ రావు ఇటీవల మృతి చెందారు. సోమవారం నారాయణ రావు దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆరూరి వెంట పార్టీ నేతలు, నాయకులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం.. యువతలో ఆశలు ..!



**కరీంనగర్ టౌన్ మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజీవ్ యువ వికాసం తో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువతలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ పథకం ద్వారా SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయనున్నారు, ఈనెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అర్హులైన వారికి రూ.3 లక్షలలోపు విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం https: //tgobmms.cgg.gov.in సైట్‌ని విష్మించాలని అధికారులు తెలిపారు.

# రాజీవ్ గృహ కల్పలో చెత్త డంప్ యర్డు?

**- పట్టించుకోని అధికారులు**

**- దురువాసనతో కాలనీ ప్రజల అవస్థలు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 17,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయి గూడ మున్సపాలిటీ లోని 1,2,3 వార్డులోని మరియూ ఇతర ప్రదేశాలనుండి సేకరించిన చేత్తను గతకొంత కాలంగా రాజీవ్ గృహకల్పలోని టి జి ఎస్ ఆర్ టి సి బస్సు ప్రాంగణంలో డుంపు చేస్తున్నారు దానివలన కాలనిలో నివాసం ఉంటున్న ప్రజలకు,అలాగే పూట గడువడం కోసం రోజువారి పనులకు పోయే కార్మికులు బస్సు కోసం వేచి ఉన్న సమయంలో దుర్వాన భరించలేకపోతున్నారు చిన్న పిల్లలు అనరగ్యానికి గురౌచున్నారు, 10,000 ల జనాభా ఉన్న ఈ రాజీవ్ గృహ కల్ప కాలనీ పైన మున్సిపాలిటీ వారికీ చిన్నచూపు ఎందుకు, మళ్ళీ ఓట్ల సమయానికే తీయటి మాటలతో మా వద్దకు వస్తారా లీడర్లు అప్పటివరకు మా అవసరాలు మీకు పట్టవా అని కాలనీ ప్రలు అడుగుచున్నారు.

## భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతా రామ కల్యాణ తలంబ్రాలు

**- నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ**



**నర్సంపేట మర్చి 17, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట ఆర్టీసి టీజీఎస్ డిపో లాజిస్టిక్స్ ద్వార భక్తుల ఇంటి వద్దకే శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండు యందు గల కార్గో, లాజిస్టిక్స్ ఆఫీస్ యందు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యుటివ్ నరేందర్ మరియు కార్గో ఏజెంట్స్ వద్ద 151/- రూపాయలు చెల్లించి బుకింగ్ రషీదు పొందగలరని తెలిపారు. సీతా రాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు పంపిణి చేస్తారని తెలిపారు. భద్రాచలం లోని శ్రీ సీతా రాముల కళ్యానానికి వెళ్లలేని భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ రాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కొరకు 9154298763,9704991357నంబర్లను సప్రదించగలరు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలిసిన మైనారిటీ నాయకులు



**హనుమకొండ, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనంకొండ కాంగ్రెస్ పార్టీ హనంకొండ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అజీజ్ మీర్జా బైగ్ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ బాకీ కాంగ్రెస్ నాయకుడు రెహమత్ సోదరుడు జుబైర్ సాహబ్, ఖుద్దూస్ సోదరుడు కాజిపేట్ కాంగ్రెస్ నాయకుడు ఎం.ఎ.షబ్బర్ (తబ్బు) జనరల్ సెక్రటరీ ఎండి బిలాల్, ముఖ్యమైన మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి సోమేశ్వరరావు భౌతికాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపెల్లి సోమేశ్వర రావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని, సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. ఆరూరి వెంట పార్టీ నేతలు, నాయకులు ఉన్నారు.



# తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్ల నిధులు ఇవ్వండి

**● టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వినతి పత్రాన్ని సమర్పించిన పాలకుర్తి ఎమ్మెల్యేఎ యశస్విని రెడ్డి.**





**తొర్రూరు ప్రతినిధి, మార్చి 17(పిసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సోమవారం మాసాబ్ ట్యాంక్‌లోని డిసి మరియు సిపి భవనంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( టి యు ఎఫ్ ఐ డి సి ) చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.తొర్రూరు మున్సిపాలిటీలో మౌలిక వసతుల మెరుగుదలకు తక్షణ నిధుల అవసరముందని తెలిపారు. రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, స్మార్ట్ లైటింగ్ వంటి అంశాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరముందని వారు వివరించారు. ప్రజలకు మరింత మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను సేకరించి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఎమ్మెల్యే అభ్యర్థనను టీ యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని అన్నారు. త్వరలోనే వీటిపై కార్యాచరణ రూపొందించి, అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభించేందుకు సహకరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రసంగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.మున్సిపాలిటీలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ స్పందన ఆనందదాయకం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభమవుతాయని విశ్వసిస్తున్నాంఅని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వార్షిక క్యాలెండరును ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్** సంగారెడ్డి జిల్లా రేగోడ్ మండలం మర్పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వార్షిక క్యాలెండరును అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మండల పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే శ్రీరామరక్ష అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి రాష్టాన్ని పరిపాలించడానికి చేతకావడం లేదని కేవలం ప్రతిపక్షాన్ని తిట్టడం మాత్రమే చేస్తున్నారని అన్నారు. గతంలో యూట్యూబ్ ఛానల్స్ తో అధికారం లోకి వచ్చి నేడు అదే యూట్యూబ్ ఛానల్స్ లను అధికార మదంతో కేసులు పెట్టి బెదిరించి పాలన చేయాలనీ చూడటం విడ్డురంగా ఉందని అన్నారు. మీడియాను బెదిరింపులు చేస్తే వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తామని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అక్రమంగా కేసుపెట్టి బెదిరింపులకు గురించేస్తుందని ఇది మంచి పద్ధతి కాదని ఎవరికి అధికారం శాశ్వతం కాదని ఇలాంటి చర్యలు మానుకోవాలని ప్రభుత్వంన్ని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి రావడం ఖాయమని కార్యకర్తల కు భరోసానిచ్చారు. రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు..

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి17(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు అన్నారు. చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ నిధులచే ఏర్పాటుచేసిన ఫ్రీ ప్రైమరీ తరగతి గదిని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పీఎంశ్రీ కింద 22 పాఠశాలలు ఎంపిక అయ్యాయని అందులో చిన్న మూల్కనూరు పాఠశాల ఒకటని గుర్తు చేశారు. పీఎం శ్రీ నిధులను సక్రమంగా వినియోగించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాలలో గల ఫ్రీ ప్రైమరీ మరియు 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాధికారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి పావని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియ బసిరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు భవాని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, లావణ్య,సిఆర్పి శ్రీవాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో గుర్తుర్ గ్రామ రైతులకు న్యాయం జరిగేనా?

**● మా గ్రామాన్ని సందర్శించి సమస్యలకు పరిష్కారం మార్గం చూపండి ● ఎమ్మెల్యేను వేడుకుంటున్న గ్రామ పెద్దలు పంజాల సోమయ్య, మాజీ సర్పంచ్ బుచ్చి రాములు**








**తొర్రూరు ప్రతినిధి, ఫిబ్రవరి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** గుర్తురు గ్రామం అంటే తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఖండాంతరాలు దాటి విదేశాలలో కూడా ఎంతో పేరు ఘటించిన గ్రామం. కానీ ఈ గ్రామంలో అన్ని సమస్యలకు తీష్ట వేసి ఉంది. పేరు పెద్దు ఊరు దిబ్బ అన్న అన్న చందంగా గ్రామం సమస్యల్లో చిక్కుకొని ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం మార్గం దొరుకుతుందని గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఒకనాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన పాలకుర్తి శాసనసభ్యురాలు మా గ్రామాన్ని సందర్శించకపోవడం తో గ్రామ రైతులు నిరాశకు గురవుతున్నారని గ్రామ పెద్దలు పంజాల సోమయ్య, మాజీ సర్పంచ్ బుచ్చి రాములు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా మీరు మీ వీలు ప్రకారం మా గ్రామాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలకు పరిష్కార మార్గం చూడాలని కోరుతున్నామని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గతంలో పి సి డబ్ల్యూ న్యూస్ ద్వారా విన్నవించామని అంటున్నారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఒకసారి గ్రామాన్ని సందర్శించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని అన్నారు. 8 నెలల కాలం పూర్తయినప్పటికీ సమస్యలు అలాగే ఉండిపోయి పంటలు పండించుకునే రైతులకు రామసముద్రం చెరువు నుండి తూము ద్వారా( గేట్ వాల్వు) పొలాలకు వస్తున్న నీరు తూము కింది ప్రాంతంలో కాల్వ ఒక ప్రక్కన తెగిపోయి చెరువులో నుండి వస్తున్న నీ రంతా ఆకేర్ వాగులో కలిసి పోవడంతో దిగువ ప్రాంతంలో ఉన్న రైతులకు మీరందక బాధపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో బతుకమ్మ పండుగ జరుపుకునే ప్రాంతంలో కాలువల ద్వారా పుష్కలంగా నీరు అందేదని ఇప్పుడు ఆ ప్రాంతం నీరు లేక వెలవెల పోతున్నట్లు గుర్తు చేశారు. ప్రధాన సమస్యల్లో మరొకటి రామసముద్రం చెరువు మత్తడి కింద భారీ బుంగ ఏర్పడి నీ రంతా వృధాగా ఆకేర్లో కలిసిపోవడం దీనివలన చెరువులోని నీరు వృధా పోవడమే కాకుండా మత్స్యకారులకు కూడా ఇబ్బంది అవుతుందని వారు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామ రైతులకు మరో ప్రధాన సమస్య రామసముద్రం చెరువు గుర్తూరు, కుందూరు సోమవారం రెండు గ్రామాల రైతులకు మీరు అందిస్తుంది. ఎగువనున్న రిజర్వాయర్ ద్వారా రామసముద్రం చెరువులోకి రావడానికి నేరుగా కెనాల్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పక్కనే ఉన్న కొన్ని చిన్న గ్రామాలకు కెనాల్ ద్వారా నీళ్లు వెళ్ళటం మా చెరువులోకి కెనాల్ లేకపోవడం బాధాకరమని పేర్కొంటున్నారు.ఎమ్మెల్యేగా మీరు ఒకసారి మా గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని వేడుకుంటున్నాం. ఇది వేసవికాలం పంటలు పూర్తి అయిన వెంటనే మరమ్మతులు చేయించే విధంగా చూడండి. మళ్లీ వర్షాలు పడితే మరమ్మతులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుంది.

# ప్రభుత్వ న్యాయవాదిగా కాకిరాల నర్సింహారావు నియామకం

**● కాకిరాల నర్సింహారావును లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు వినోద్ కుమార్, న్యాయవాదులు**

**హనుమకొండ,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం సోమవారం హనుమకొండ జిల్లా కోర్ట్ ప్రభుత్వ న్యాయవాదిగా కాకిరాల నర్సింహారావు ను నియమిస్తూ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి న్యాయ శాఖ వ్యవహారాలు , న్యాయపాలన తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు . నర్సింహా రావు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కుందూరు సోమారం గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన కాకిరాల రామారావు అనసూయమ్మ దంపతులకు ప్రథమ సంతానం గా 1967 లో జన్మించారు నరసింహ రావు. చినప్పటి నుండే న్యాయవాది వృత్తి లోకి రావాలనే పట్టుదలతో 1992 లో ఆంధ్రా యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ తో లా పట్టాను పొందారు, ఎల్ ఎల్ ఎం కాకతీయ యూనివర్సిటీ లో పాస్ అయ్యి గత 33 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. గతంలో నిట్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు స్టాండింగ్ కౌన్సిల్ గా పని చేసిన అనుభవం ఉండటం తో ఆయనను తెలంగాణ ప్రభుత్వ హనుమకొండ జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా నియమించారు. ఆయన నియామకం పట్ల ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు వినోద్ కుమార్ టి-పిసిసి రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, నల్లా మహాత్మ పోతరాజు రవి, తదితరులు పాల్గొని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలి: డాక్టర్ తడికమళ్ళ శేఖర్ డిమాండ్



**ఖమ్మం, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణాలో ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 1,2,3 అన్ని ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల ఖమ్మం ఎదురుగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో సోమవారం పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. డాక్టర్ తడికమళ్ళ శేఖర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ లలో మాదిగ లకు గత 50 ఏళ్ళ నుండి అన్యాయం జరుగుతుందని ఈ అంశాన్ని 1965 లోనే బిఎన్ లోకూర్ కమిషన్ నివేదిక లో పేర్కొన్నారని తెలిపారు. తర్వాత రాష్ట్ర స్థాయిలో వేసిన జస్టిస్ రామచంద్రరావు, జాతీయ స్థాయిలో వేసిన ఉషా మెహ్రా కమీషన్లు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించాయి. మంద కృష్ణమాదిగ 30 ఏళ్ళుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఎత్తిన జెండా దించకుండా వర్గీకరణను సాధించారని గుర్తుచేశారు. నేడు వర్గీకరణ ఫలాలు అందుకునే సమయం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు అన్ని ఉద్యోగ నియామకాలు నిలిపివేసి చట్టం చేసిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేస్తే మాదిగ నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షలో డాక్టర్ మోదుగు శ్యామ్ బాబు, డాక్టర్ నూకపొంగు రవిబాబు, డాక్టర్ పేరెల్లి కోటి, డాక్టర్ అద్దంకి తిలక్, పీజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎన్‌సిలో నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు

**● జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి: బెలిదే రమేష్ గుప్తా**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 17,(పిసిడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా తెలిపారు. కొంగరకలాన్ లో సుమారు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో ఫాక్స్ కాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని గుప్త వివరించారు.నిరుద్యోగ మహిళల దృష్టిలో పెట్టుకొని ఈనెల 19న బుధవారం కీసర గ్రామపంచాయతీ వద్ద గల కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న నిరుద్యోగ యువతులు,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపికైన మహిళలకు ప్రతి నెల 17,500 జీతం అందించడంతో పాటు సుమారు 4 వేల రూపాయలు పిఎఫ్,ఈఎస్ఐ సదుపాయంలు ఉంటాయన్నారు.కీసర నుంచి ప్రతిరోజు కంపెనీ వద్దకు ఏసీ బస్సులో రావడం పోవడంతో పాటు టీ,టిఫిన్,భోజనం వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు.ప్రతి రోజు మూడు షిఫ్టుల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని,ఓ.టీ చేసిన వారికి రెండింతల వేతనం ఉంటుందని వివరించారు.పదవ తరగతి, ఐటిఐ,డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు,ఇంటర్మీడియట్,డిగ్రీ ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం నిర్వహిస్తున్న జాబ్ మేళాకు విచ్చేసి నిరుద్యోగ యువతులు,మహిళలు పదవ తరగతి మెమో,ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని ఉదయం 10 గంటలకు హాజరుకావాలని సూచించారు.

# సజ్జనార్‌ను తొలగించైనా విగ్రహాలను ఆవిష్కరించాలి..

**● దళిత ఎమ్మెల్యే కు భాద్యత లేదా.?: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. ప్రసాద్**




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 17(పీసీడబ్ల్యు న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్, జగ్జీవన్ రాం లకు సంబందించిన మహనీయుల విగ్రహాలకున్నటు వంటి ముసుగులను తీసివేయటకు అడ్డుగా ఉన్న ఆర్ టి సి ఎండి సజ్జనార్ ను ఆశాఖ నుండి తొలగించైనా విగ్రహాలను ఆవిష్కరించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. ప్రసాద్ అన్నారు.తిమ్మాపూర్ మండ కేంద్రం లో ఏర్పాటు చేసిన విగ్రహాల ముసుగులు తొలగించడం లో జరుగుతున్న నిర్లక్ష్యం పై మండలంలోని రాజకీయ, ప్రజాసంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన జేఏసి పక్షాన జరుగుతున్న 8 రోజు రిలే నిరాహర దీక్షల సందర్భంగా సోమవారం సిపిఎం నాయకులతో పాటుగా ఆశా వర్కర్స్ మండల కమిటీ సభ్యులు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ప్రసాద్,సిపిఎం జిల్లా కార్యదర్శి సుంకర సంపత్ తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రం లో ఎంతోమంది పెద్దమనుషులకు సంబందించిన విగ్రహాలను ఏర్పాటు చేసినప్పుడు రాని సమస్యలు తిమ్మాపూర్ లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు మాత్రమే రావడమేంటని ప్రశ్నించారు.ఆర్టిసి కి సంబందించిన ఎన్నో ఆస్తులు ఆక్రమనకు గురవుతున్నాయని వాటిని పట్టించుకునే వ్యవస్థ లేదుగని ఈ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసిన విషయంలో ఎందుకు ఇంత పట్టింపు చేస్తున్నారని అన్నారు. ఆర్టిసి ఎండి సజ్జనార్ మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు వ్యతిరేకమా, అనుకూలమా స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు.వ్యక్తిగత బేషజాలతో భారత రాజ్యాంగ మూలపురుషులకు సంబందించిన విగ్రహా ముసుగులను తొలగించడం లో సజ్జనార్ కున్నటువంటి ఆలోచన విదానాన్ని తెలపాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ పరిధిలో పనిచేసే అధికారి సజ్జనార్ ను ప్రభుత్వం కంట్రోల్ చేస్తుందా..? సజ్జనార్ ప్రభుత్వాన్ని కంట్రోల్ చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. విగ్రహాల ముసుగులు తొలగించే ప్రక్రియపై ఏప్రిల్ 2 వ తేదీ లోగా ప్రభుత్వం నుండి గానీ,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నుండి గానీ ఒక నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. అంతకుముందు సంఘీభావం తెలిపిన ఆశా వర్కర్స్ కూడా ముసుగులు తొలగించే భాద్యత స్థానిక ఎమ్మెల్యే నే తీసుకోవాలని డిమాండ్ చేసారు.పర్లపెల్లి మాజీ ఉప సర్పంచ్ సూరం మహేందర్ రెడ్డి,టీఆర్ఎస్ మండల కార్యదర్శి పింగిలి నరేందర్ రెడ్డి, మద్రి సది యాదవ్, పాశం సంపత్ రెడ్డి, ఎల్కపల్లి పర్శరాములు, ఎల్కపల్లి స్వామి, ఎడ్ల భూంరెడ్డి లు సంఘీభావం ప్రకటించగా జేఏసి నాయకులు దుంద్ర రాజయ్య,మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్,అంబాల సతీష్, కనకం రాములు, పార్నంది జలపతి,కోయడ మురళి, సంగుపట్ల మల్లేశం,వడ్లూరి శంకర్, నేదునూరి గంగరాజం,అడిచర్ల తిరుపతి,ఆవునూరి రమేష్, మంద మల్లయ్య,గొల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# షేర్ అలీ బాబా దర్గా అధ్యక్షుడిగా వాజిద్ అలి బాధ్యతల స్వీకరణ...



**తిమ్మాపూర్ మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని తీగల వంతెన పక్కనగల హజ్రత్ షేర్ అలీ బాబా దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా నగరంలోని షాసహాబ్ మొహల్లాకు చెందిన ఎండి. వాజిద్ అలీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు ఎండి మాజీద్ అలి, నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ కి దర్గాకు సంబంధించిన తాళం చెవిని, మిగతా అంశాలను అప్పగించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ జమీర్ సమక్షంలో వాజిద్ అలీ, మాజిద్ అలీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సహకారంతో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ లకు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి కి, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనారిటీ సెల్ నాయకులకు, నూతన దర్గా కమిటీ పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం





**జమ్మికుంట,మార్చి17(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి హెూలీ పండుగను పురస్కరించుకొని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం సోమవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ హెూలీ పండుగను పురస్కరించుకొని తమ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి మహిళా సోదరిమణులకు చీరలు పంపిణీ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని ఉత్తర తెలంగాణలోని రెండో స్థానంలో ఉన్న అతిపెద్ద జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తను కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని మహిళ సోదరీమణులకు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల సహకారంతో తను మార్కెట్ చైర్మన్ ఉన్నంతకాలం మహిళా సోదరీమణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి సెక్రెటరీ ఎన్ రాజు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...





**తిమ్మాపూర్,మార్చ్17(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచడం సహేతుకమని, ఈ బిల్లుకు చట్టబద్ధతతో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని వారు కొనియాడారు. అలాగే ఇందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు,మామిడి అనిల్ కుమార్, పోతుగంటి శ్రీనివాస్, అలువాల కోటి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, పులి కృష్ణ ,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ఆకుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ దేశానికి చేరిన తెలుగు ఉపాసకులు



**భూటాన్, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశంలో పుట్టిన బౌద్ధం విశ్వవ్యాప్తంగా బలమైన ప్రభావం చూపిందన్న విషయం ప్రపంచానికి తెల్సిందే. ఇంతేగాకుండా పలు దేశాలు బౌద్ధాన్ని తమ రాజ్యధర్మంగా స్వీకరించిన ఘనత ఉన్నాయి. అందులో ఒక దేశం భూటాన్ దేశం. మన పొరుగు దేశం. ఇదే హ్యాపిఎస్ట్ దేశానికి సోమవారం రోజున రెండు తెలుగు రాష్ట్రాల నుంచియే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి మొత్తం 36మంది బౌద్ధ ప్రియులు పర్యటనలో ఉన్నారు. ఇట్టి మహత్తర పర్యటన బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ అధ్యక్షులు జీ. పరందాములు చేశారు. మొదటి రోజున పర్యాటకులు భూటాన్ దేశంలోని అద్భుతమైన ప్రకృతి సౌదర్యాల్ని ఆస్వాదించారు. ఇక్కడి ప్రజల స్వభావాలు చాలా సున్నితంగా, ప్రేమతో పలకరింపులు, శ్రమజీవులు, ఆత్మీయతతో కలయికలు అనే మానవీయ విలువలు తమ భారతీయుల్ని చాల ఆకట్టుకున్నాయి. ఇదంతా బుద్ధుడి బోధనల ప్రభావమే అంటున్నారు మన ఉపాసకులు. ఈ యాత్ర ఐదు రోజుల పాటు జరగనున్నట్లు అధ్యక్షులు తెల్పారు.

# కెవిపిఎస్ ఆద్వర్యంలో వినతి పత్రం

**- ఎస్సీ, ఎస్టీల తరుపున అసెంబ్లీలో గొంతు విప్పాలని ఎమ్మెల్యేలకు వినతి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో భాగంగా అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షల రూపాయలు ఇవ్వాలని దళిత అభివృద్ధి శాఖకు తక్షణమే మంత్రి నియమించాలని అసెంబ్లీలో దళిత వాణి వినిపించాలని కోరుతూ సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి అంబర్ పేట టిఆర్ఎస్ శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు హైదరాబాద్ నగర కార్యదర్శి బి సుబ్బారావు డిడిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ రాష్ట్ర నాయకురాలు పులి కల్పన మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ శివలింగం దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి నరసింహ తెలంగాణ అసంఘటిత రంగ కార్మికుల సమాఖ్య రాష్ట్ర నాయకులు కే సి ఎస్ ప్రసాద్ తదితరులు

# జూబ్లీ మార్కెట్‌లో తనిఖీలు చేసిన కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీ మార్కెట్లో శానిటేషన్ నిర్వహణ పనులను, శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, చెత్త తరలింపు ట్రాక్టర్ల లాగ్ బుక్, స్వీపింగ్ మిషన్ల సంబంధిత లాగ్ బుక్లను గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త తరలింపు, శానిటేషన్ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు కమిషనర్ పలు సూచనలను చేశారు. కమిషనర్ వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలకు వెళ్లే తెలంగాణ భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్

**- తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు చెల్లుబాటు - ఎపి సిఎమ్ చంద్రబాబు టిటిడికి ఆదేశాలు**



**తిరుమల ,17(పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. శ్రీవారి దర్శనానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. మార్చి 24 నుంచి ఈ విధానం అమలు చేయనున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి.. తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే అనుమతిస్తారు. ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి అవకాశం ఉంది.

# నేడు కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

**హనుమకొండ, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులోని జిల్లా ఖజానా కార్యాలయం ప్రాంగణంలో నేడు (మంగళవారం) రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానా అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం ఉదయం 9:30 గ.కు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని డీటీవో శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.

## భీంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు...





**కమలాపూర్,మార్చ్17(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం భీమ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జవ్వాజి కుమార్ మాజీ వార్డు మెంబర్లు తాళ్లపల్లి గణేష్ ఎలగం రవి రహమతుల్లా రఫీ గుంపుల జైపాల్ తో సహా 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు రాష్ట్రంలో కాంగ్రెస్ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై ప్రణవ్ బాబు నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినామని మాజీ సర్పంచి జవ్వాజీ కుమార్ తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వాసాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ బాలసాని రమేష్ గౌడ్ పుల్లూరి శ్రీనివాసరావు పోడేటి బిక్షపతి కేత్తే రవి మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి పైసా శరత్ తోట శంకర్ కుక్కల ఓదేలు తాజుద్దీన్ కొల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం కరపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల, మర్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ భక్త మార్కండేయ దేవాలయం, పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యం లో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆహ్వాన కరపత్రికను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. మాజీ మున్సిపల్ చైర్మన్ పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, నాయకులు అడువాల లక్ష్మన్ పద్మశాలి సేవా సంఘం బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామడుగు, మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రామడుగు మండలంలోని గుండి జిల్లా పరిషత్ పాఠశాల 2004-05 పదవతరగతివిద్యార్థులుపాఠశాల ఆవరణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరు గా ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న ఆ రోజులు జ్ఞాపకాలను తలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కర్ర వెంకటరాం రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత కలవడం సంతోషంగా ఉందన్నారు పూర్వ విద్యార్థులు అందరు వీలయినంతవరకు సమాజ శ్రేయస్సు గురించి ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు విద్యార్థులు వారి వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈకార్యక్రమంలో ZPHS గుండి HM భగవంతయ్య పూర్వ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీధర్ సురేష్ అబ్దుల్ నబీ రమేష్ సుజాత వకుల స్రవంతి తదితరులు పాల్గొన్నారు



## మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష 2025-26



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను నూతనంగా 6,7,8,9వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం ప్రవేశ ప్రకటన వెలువడింది. కావున అర్హత కలిగిన తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల బాల బాలికలు అప్లై చేసుకోవాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.అప్లై చేసుకోవడానికి ఆధార్ కార్డు, పాస్ ఫోటో, సంతకం,బోనఫైడ్,కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రలతో పాటుగా ఫోన్ నెంబర్,మెయిల్ ఐడి కలిగి వుండాలిఆరవ తరగతి ప్రవేశానికి 31-08-2025 నాటికి 12 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాల మినహాయింపు కలదు. అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 31-03-2025 ,హాల్ టికెట్ లు 15-04-2025 నాడు వెలువడతాయని తెలిపారు. ఇట్టి ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించు తేదీ 20-04-2025.కావున అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరు అని అయన అన్నారు.

## ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్




**జగిత్యాల, మర్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు. ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తు ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ధరణి దరఖాస్తులు ఇప్పటి నుండి ప్రతి ధరణి దరఖాస్తులు సంబంధించిన ఏ దరఖాస్తు అయిన 10 రోజుల లోపు వెను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి,ఎస్ లత, ఆర్డీవోలు పులి మధు సుధన్ గౌడ్, జివాకర్ రెడ్డి, తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న హెూం గార్డ్ రాములుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల, మర్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పోలీస్ శాఖలో హెూంగార్డ్ గా గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రాములు ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల తో, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, ఆర్.ఐ కిరణ్ కుమార్, ఆర్ ఎస్ ఐ సుమన్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి పరీక్షలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల, మార్చి 17 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కంటి పరిరక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులకు తిరిగి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భూపాలపల్లిలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన 658 మంది విద్యార్థుల్లో 292 మందికి మొదటి విడతగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, మిగిలిన విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.చిట్యాల, మహాదేవ్పూర్ మండలాలను యూనిట్గా తీసుకుని 4 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈ టీముల్లో ఇద్దరు వైద్యులు, ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక ఏఎన్ఎం, ఆప్తమాలజిస్టులు పర్యవేక్షణలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్బిఎస్కె కో ఆర్డినేటర్ డా శ్రీనివాస్, పిఓ ప్రమోద్, ఆర్బిఎస్కె సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 22న చిట్యాల మండల అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఎన్నికకు హాజరు కావాలి

● రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



**చిట్యాల, మార్చి 17(పీసిడబ్ల్యూ న్యూస్):** దళిత స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం వేంటనే స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ దళిత బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న సంఘటనలు అడ్డుకునేందుకు గ్రామ స్థాయి నుంచి అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయాలని, అందులో భాగంగా ఈనెల 22 అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల కమిటీ ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు మారినా అధికారులు మారిన దళితులపై దాడులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న అనేక సంఘటనలు అరికట్టుటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో నుంచి విఫలం అయినందున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు వేంటనే దళిత స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు చిట్యాల మండల కమిటీని ఈనెల 22 ఎన్నుకోవడం జరుగుతుందని మండల వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ వాదులు మేదావులు ఉద్యోగులు శ్రేయోభిలాషులు మిత్రులు కుల మతాలకు అతీతంగా SC,ST BÇ మైనారిటీ కులాలు కమిటీ ఎన్నికకు హాజరు కావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మండల సాంస్కృతిక కార్యదర్శి వర్ధమాన గేయ రచయిత దాసారపు నరేష్ మండల నాయకులు సరిగొమ్ముల రాజేందర్ గుర్రపు తిరుపతి శీలపాక ప్రణిత్ కట్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడానికే ఇబ్బందుల నివారణ దినోత్సవం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, మర్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడానికే ఇబ్బందుల నివారణ దినోత్సవం అని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## సింగూర్ ఎడమ కాలువకు వెంటనే నీళ్లను విడుదల చేయాలి

● ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డిమాండ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజవర్గ పంట పొలాలకు వర్షాకాలంతో పాటు యాసంగికి కూడా కాలువ నీళ్లు వదలకపోవడం, చెరువులో నీళ్లు నింపకపోవడం వల్ల వేలాది ఎకరాల వరి పంట ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోల్ నియోజకవర్గంలోని పుల్కల్ మండలం లక్ష్మీసాగర్ లో గల పలు గ్రామాల్లో ఎండిపోయిన వరిచేలను జొన్న చేలను సోమవారం స్థానిక రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. నీళ్లు అందకపోవడం వల్ల చేతికి వచ్చిన పంట ఎండిపోయే పరిస్థితి దాపురించిందని, గత పది సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు నెలలుగా కాలువ మరమ్మత్తుల పేరు మీద నీళ్లు వదలలేకపోవడంతోనే ఈ సమస్య దాపరించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందే హెచ్చరించి ఉంటే వరి వేసుకోకుండా వేరే ప్రత్యామ్నాయాన్ని చూసుకునే వారమని కానీ పంట వేసుకున్న తర్వాత నీళ్లు వదలకపోవడం రైతులకు అన్యాయం చేయడమేనని వారు వాపోయారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎండిపోయిన పంటలను డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ తో కలిసి క్రాంతి కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సింగూర్ నీళ్లను వదలకపోతే రైతుల అందరితో కలిసి మేమే వదులుకుంటామని హెచ్చరించారు. ఒక వారం రోజులలో ఒక సారి నీళ్లు వదిలితే ఇప్పుడున్న పంటను బతికించుకోగలం అని రైతులు ఆశతో ఉన్నారని ప్రభుత్వం స్థానిక మంత్రి అయినటువంటి రాజనర్సింహ గారు ఆలోచించి జోక్యం చేసుకొని సింగూర్ కాలువ నీతిని విడుదల చేయడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. సింగూర్ ప్రాజెక్టులో 22 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేని దుస్థితిలో ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని ఆయన అన్నారు.మార్చుకోకపోతే ఈ రైతు వ్యతిరేక విధానాలు కు స్వస్తి చెప్పకపోతే అందరం కలిసి బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కెనాల్ నీళ్లు విడుదల కోసం త్వరలోచలో సింగూర్ కార్యక్రమాన్ని తీసుకోబోతున్నట్టు క్రాంతి కిరణ్ ఈ సందర్భంగా ప్రకటించారు.



# రంజాన్ స్పెషల్ "హలీం రుచికి సలాం"...

- 1956లో ప్రారంభమైన ప్రస్థానం
- తొలిదశలో పోస్టు కార్డులతో ప్రచారం
- నేడు గల్లీ నుంచి రెస్టారెంట్ల వరకు విక్రయాలు
- నగరంలో రంజాన్ రుచుల సందడి
- 30 సెంటర్లలో నిత్యం 5 క్వింటాళ్ల తయారీ





**కరీంనగర్ జిల్లా, మార్చ్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ హలీం.. రంజాన్ మాసం లో లభించే అరుదైన వంటకం. ముస్లింల సంప్రదాయం అన్ని మతాలవారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం పొందింది. కులమతాలకు అతీతంగా ప్రజలం దరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేం ద్రంగా ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి కరీంనగర్ నగరం తో పాటు ఉమ్మడి జిల్లాలోని సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లా కేంద్రాల్లోనూ హైదరాబాద్ రుచిని మైమరిపించేలా హలీం కేంద్రాలు వెలుస్తున్నాయి. **ఇలా తయారు చేస్తారు..** గోధుమ రవ్వ, స్వేచ్ఛమైన నెయ్యి, మటన్ (బోన్లెస్), అన్ని పప్పులు,గరం మసాలలు, ఉల్లిపాయలు, కొత్తిమీర, పుదీనాతో, లెమన్,తో తయారు చేస్తారు. లేత పొట్టేలు మాంసం అయితే రుచి బాగా ఉంటుంది. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో 5 గంటల పాటు ఉడికిస్తారు. గోధుమలు, పుట్నాల పొడి, అన్ని పప్పులు, గరం మసాల వేసి బాగా కలిపి మరో 4 గంటల పాటు సన్నటి సెగపై (అడుగు అంటకుండా) ఉడికిస్తారు. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకూ పొడవైన కర్రలతో రుబ్బుతారు. ఇరాన్ కు చెందిన హుస్సేన్ జాబిత్ 1947లో హైద రాబాద్లోని మదీనా సర్కిల్లో హెూటల్ ప్రారంభిం చి హలీం విక్రయాలు ప్రారంభించాడు. తర్వాత కాలంలో 1956లో రంజాన్ మాసం ప్రారంభమైన తొలిరోజు హలీం పేరుతో కొత్త వంటకాన్ని తయారు చేసి 25 పైసలకు ఒక పాత్రలో ఇవ్వడంతో దీని ప్రస్థానం ప్రారంభమైంది. తొలిరోజుల్లో అంత గా ఆదరణ లభించకపోవడంతో బిర్యానీకి హలీం ఫ్రీ అని ప్రకటించారు. తర్వాత సంవత్సరం హలీం విశిష్టతను తెలియజేస్తు పోస్టుకార్డులతో ప్రచారం నిర్వహించారు. టెలిఫోన్ డైరెక్టరీ ఆధారంగా అందు లో ఉన్న అడ్రస్లకు పోస్టుకార్డులు రాశారు. దీంతో కొంత మేర విక్రయాలు పెరిగాయి. 1956-1960 వరకు పోస్టుకార్డులు, పత్రిక ప్రకటనలు, పోస్టర్లు తదితర మార్గాల్లో హుస్సేన్ ప్రచారం నిర్వహించగా ఆయన ప్రయత్నం ఫలించింది. 1961 నుంచి హలీంకు డిమాండ్ పెరిగింది. అప్పటి నుంచి 1998 వరకు మదీనా హెూటల్లో హలీం విక్రయాలు జరిగాయి. అదే సంవత్సరం హుస్సేన్ మరణిం చాడు. **కరీంనగర్ సిటీలో 5క్వింటాళ్ల హలీం.** కరీంనగర్ నగరవ్యాప్తంగా 20 హలీం సెంటర్లు ఉన్నాయి. వాటిలో రోజూ 5 క్వింటాళ్ల హలీం తయారు చేస్తుండగా విక్రయాలతో రోజూ రూ.22లక్షల నుంచి రూ.25 లక్షల వరకు బిజినెస్ జరుగు తోంది. హలీం అమ్మకాలకు తోడు ఇతర ప్రత్యేక వంటకాల ద్వారా మరో రూ.5 లక్షల వ్యాపారం జరుగుతోంది. హలీం తయారీకి 3 క్వింటాళ్ల మేక మాసం ఉపయోగిస్తుండగా హరీస్ తయారీ కోసం క్వింటాల్ కోడి మాంసం అవసరం అవుతుంది. రోజూ ఒక్కో హలీం సెంటర్ లో 15 నుంచి 50కిలోల హలీం, 5 నుంచి 20 కిలోల వరకు హరీసు తయారు చేస్తారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్యంగా 20 హలీం సెంటర్లు ఉండాగా వాటిలో అధిక భాగం గోదావరిఖనిలో ఉన్నాయి. రోజూ రెండు క్వింటాళ్ల హరీస్ విక్రయాలు జరుగుతుండగా, 500 కిలోల హలీం అమ్మకాలు సాగుతాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సిరిసిల్లలో రెండు, వేములవాడలో రెండు హలీం కేంద్రాలున్నాయి. నాలుగు కేంద్రాల్లో మొత్తం 60 కిలోల హరీస్, 20కిలోల హలీం అమ్మ కాలు జరుగుతాయి. ఇక జగిత్యాల జిల్లా పరిధిలో మొత్తం 20 హలీం సెంటర్లు ఉండగా అత్యధికంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. ఈ సెంటర్ల లో మొత్తం 10 క్వింటాళ్ల హరీస్ అమ్మకాలు జరుగుతాయి. **20 ఏళ్లుగా అమ్మకాలు..** గత 20 సంవత్సరాలుగా మహేక్ క్యాటరింగ్ సెంటర్ ద్వారా హలీమ్, హరీష్, బిర్యానీ, అరేబియన్ వం టకాలను కరీంనగర్ నగర వాసులకు రుచి చూపిస్తు న్నాం. హలీం తయారీలో ఇరానీ పద్ధతులు పాటిస్తునే కరీంనగర్ నగరవాసుల ఆహార అలవాట్లకు అనుగు ణంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, స్వచ్ఛమైన మసాలా దినుసులు ఉపయోగించి తయారు చేయడం ఆయన ప్రత్యేకత: – బాబా పటేల్, మహేక్ క్యాటరింగ్..కింగ్స్ హెూలీం సెంటర్, ఐబీ రోడ్ హెూటల్ మానేరు ఎదురుగా కరీంనగర్ **ప్రేమాభిమానాలు ముఖ్యం..** ఉపవాస దీక్షల వల్ల ఆకలి బాధ తెలిసి పేద వాడికి కూడా సాయం చేయాలనే ఉద్దేశం కలుగుతుంది. పండుగా రోజు మతాలతో సం బంధం లేకుండా స్నేహితులను ఇంటికి ఆహ్వానిస్తాం. హలీంతోపాటు తీపితో కూడిన పాయసం తినిపిస్తాం. అందరి మనసుల్ని తీపి చేస్తూ అందరూ ప్రేమాభిమానాలతో జీవిం చాలని కోరుకుంటాం...ముఫ్తి మహమ్మ ద్ఫియాస్మొహియుద్దీన్,ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితులు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టైన మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్‌లను చంచల్ గూడా జైల్లో పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి
- ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా.దాసోజు శ్రవణ్
- బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమో అన్న అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్ గా మాట్లాడుకుంటున్నారు 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటుందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్నలిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపిస్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారు. 6 గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యమని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు తన భార్యా పిల్లలను దూషిస్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చిపోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్ కు కుటుంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా ? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి తనివి యాదవ్ లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగుతుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది రేవతి, తన్వియాదవులకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం .. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. 71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్ పూర్ లో రేవంత్ రెడ్డి చెప్పిండు రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణ లో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి

# పూర్వ విద్యార్థిని, ఒంటరి మహిళకి ఆర్థిక సహాయం అందజేత




**పరకాల, మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానోపాధ్యాయులు రేవూరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో.. జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయులు, తనతో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. భాష బోయిన జ్యోతి ఆర్థిక పరిస్థితులు బాగా లేనందువలన నిరుపేద ఒంటరి మహిళకు చేయూత అందించాలనే.. తలంపుతో పూర్వ విద్యార్థులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులైన రేవూరి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులైన కే భద్రయ్య, భాస్కర్ రావు, రవికుమార్, కలకొండ వెంకటేశ్వర్లు, రమేష్, సాధిక్ భాష, ఉపాధ్యా యునులైన శోభా కలిసి ఆర్థిక సహాయం అందించడం జరిగినది. అలాగే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులందరూ కలిసి తమ సహాయ సహకారాలను తోటి విద్యార్థిని విద్యార్థులకు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు.

# డీలిమిటేషన్ అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టత లేదు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** అఖిలపక్ష సమావేశ నిర్వహణపై ప్రభుత్వానికి తగిన స్పష్టత లేదు.కాంగ్రెస్ పార్టీకి డీలిమిటేషన్ అంశంలో ఏ వైఖరి ఉన్నదో వారికే తెలియదు. దేశంలో అందరికంటే ముందు డీలిమిటేషన్ వల్ల తెలంగాణకి, దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టాల గురించి మాట్లాడింది మా పార్టీనే. డీఎంకే పార్టీ కన్నా ముందే, చాలా కాలంగా మేము డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే నష్టంపై జాతీయ వేదికలపై మాట్లాడుతున్నాం. దేశ ప్రయోజనాల కోసం పాటుపడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ విధానం నష్టం కలిగిస్తుందని మేము చెప్తూ వస్తున్నాం. డీలిమిటేషన్ వల్ల రాష్ట్రానికి కలిగే నష్టాలను కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా తెలియజేస్తాం. డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం పైన పోరాడుతాం. డీలిమిటేషన్ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదు, కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దీనిపై స్పష్టత ఉందా? తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు డీలిమిటేషన్ విషయంలో ఏ బాధ్యత ఉందో వారు సమాధానం చెప్పాలి. 22న చెన్నైలో జరగనున్న డీఎంకే సమావేశానికి హాజరవుతాము. ఈ సమావేశానికి పార్టీ తరఫున నేను హాజరై, మా పార్టీ విధానాన్ని బలంగా వినిపిస్తాను.

## అంబేద్కర్ విగ్రహాలకు కలర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**కోరుట్ల మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జ యంతి జరగనున్న సందర్భంగాపట్టణంలోని ఆ రు అంబేద్కర్ విగ్ర హాలకు కలర్లు వే యించాలని సోమవారం మున్సిపల్ క మిషనర్ టి మోహన్ కు కోరుట్ల నియో జకవర్గ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు బర్ల సాయన్న,ఉపాధ్యక్షులు బాల్క శంకర్రా వు,బడే లక్ష్మణ్ లు వినతి పత్రం అం దించారు.

## మెట్ పల్లి అయ్యప్ప దేవాలయం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక


మెటుపల్లి అయ్యప్ప దేవాలయం. మెట్టుపల్లి.

**కోరుట్ల మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక అధ్య క్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు ఆశీస్సులతోనూతన కార్యా నిర్వాహక అధ్యక్షులుగా గంగుల వివేక్, నూతన అధ్యక్షులుగా దోమ్మటి ప్రవీణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా అంకం భరత్ కుమార్,కార్యదర్శిగా ఉజాగిరి శ్రీనివా స్ ,సహాయ కార్యదర్శిగా చిల మంతుల శివ,కోశాధికారిగా బండారిమారుతి, కార్యవర్గ సభ్యులు బుర్ర ప్రసాద్ గౌడ్, డాక్టర్ లక్ష్మ ణ్ ,వాల్కోట్ నరేష్, శివ,శ్రీ నివాస్,నత్తి నరసయ్య, చేపూరి రాము, దేవనపల్లి గణేష్ ,నారోజు కిరణ్,చెట్లపల్లి దేవేందర్ గౌడ్ ,మణిదీప్,పుల్ల చిన్నయ్య గౌడ్ ,బి.శరత్ రావు ప్రత్యేక ఆహ్వానితు లు మంత్రి అంజయ్య గురుస్వామి,కోట బుచ్చి గంగాధర్,కూన గోవర్ధన్,కొమి రెడ్డి తిరుపతిరెడ్డి, మహాజన్ నర్సింలు ఏకగ్రీ వంగా ఎన్నికైనారు వీరిని మాజీఎమ్మెల్యే విద్యాసాగర్ రావుఅభినందించారు.త మను ఎన్నికకు స హకరించిన వ్యవస్థా పక అద్యక్షులు మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు కి కృత జ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ ట్రాక్టర్ పట్టివేత



**కోరుట్ల,మార్చి 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎలాంటి అనుమతులు లేకుం డా అక్రమ ఇసుక రవాణా చేయు చున్న ఒక లారీ మరియు ఒక ట్రాక్టర్‌ను మెట్ పల్లి పో లీసులు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి లారీని జగిత్యాల వైపు నుండి మెట్ పల్లి వచ్చుచుం డగా మెట్ పల్లి పాత బస్టాండ్ వద్ద ఒక ఇసుక ట్రాక్టర్ జగ్గసా గర్ నుండి వచ్చుచుండగా జగ్గా సాగర్ శివారు లో ట్రాక్టర్ను పోలీసులు రెవెన్యూ సిబ్బంది కలిసి పట్టు కొని తదుపరి చర్య నిమిత్తం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించగా రెవెన్యూ ఆర్ ఐ ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్ కు మార్ అక్రమంగా తరలిస్తున్న లారీ ఓనర్ డ్రైవరు మరియు ట్రాక్టర్ ఓనర్‌లపై కే సు నమోదు చేసి తదుపరి చర్య నిమి త్తం మండల రెవెన్యూ అధికారికి మరి యు లారీ ఓనర్ డ్రైవర్ను ట్రా క్టర్ ఓనర్ డ్రైవర్లను కోర్టుకు పంపినట్లు సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు

## అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా

**మంథని,మార్చి 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని నియోజకవర్గం మహా ముత్తారం మండలంలోని వజినిపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ కి అనారోగ్య కారణ రీత్యా వైద్య చికిత్సకు



సంబంధించి 2,00,000ఎల్ వోసి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎం ఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి 2 లక్షలు మంజూరు చేయించిన మంత్రి ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల రూ.లు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..



# వార్2 సినిమా రిలీజ్ డేట్ కన్ఫమ్

**• ఆగస్టు 14న రిలీజ్ చేస్తామని సినీవర్గాల వెల్లడి**

ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత దేవర అనే సినిమా చేశాడు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఇక వార్2 చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఇందులో బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వస్తున్నారు. అయితే వారి ఎదురుచూపులకి మేకర్స్ పులిస్టాప్ పెట్టారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ గురించి ఓ నెటిజన్ పోస్ట్ పెడుతూ 'వార్ 2' మూవీ గురించి ప్రస్తావించాడు. దీనిపై సదరు నిర్మాణ సంస్థ స్పందిస్తూ గుడ్ న్యూస్ చెప్పింది మేము వార్ 2 మార్కెటింగ్ ప్రారంభించక ముందే అద్భుతంగా సెటప్ చేశారు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్ట్ 14న థియేటర్లలో అల్లకల్లోలం సృష్టిస్తుంది అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. దీంతో అభిమానుల ఆనందం హద్దులు దాటింది. ఇద్దరు పవర్ ఫుల్ హీరోస్ తెరపై జంటగా కనిపిస్తే ఆ సందడి పీక్స్‌లో ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ పర్‌ఫార్మెన్స్ చూడడానికి రెండు కళ్లు సరిపోవు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇండిపెండెన్స్ డే స్పెషల్‌గా ఆగస్టు 14న రిలీజ్ చేస్తారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. అయితే, ఇటీవల హృతిక్ రోషన్‌కు గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడిందని.. అనుకున్న టైంకు మూవీ రిలీజ్ కాదేమో అనే అనుమానాలు నెలకొనగా, ఎట్టకేలకి క్లారిటీ వచ్చేసింది. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన స్పై థ్రిల్లర్ మూవీ 'వార్ కాగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా వార్ 2 వస్తోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఏజెంట్ పాత్రలన్నింటి కంటే డిఫరెంట్‌గా ఈ మూవీలో ఎన్టీఆర్ పాత్ర ఉండనున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ మూవీతోనే ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



# నిరాశలో నిధి అగర్వాల్



నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి – ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళ్తున్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ట్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.

# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.



# అవకాశాలు పెరిగిన కయాదు లోహర్

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్‌గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.

